# ఉద్యమ కెరటం

www.udyamakeratam.com

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

**రిపోర్టర్లు కావలెను**

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెయిల్‌కు తమ బయోడేటాను పంపగలరు.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com



4.4.2025 శుక్రవారం Friday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 315 | పేజీలు : 9 Pages : 9 | వెల: 5 RNI: TELTEL12329 | Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy




## కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట

సికింద్రాబాద్‌లో రైల్‌రోకో కేసు కొట్టివేత

02

## చార్మినార్ నుంచి ఊడిపడ్డ పెచ్చులు

తప్పిన పెను ప్రమాదం..

గతంలో మరమ్మతులు చేసిన చోటే మళ్లీ




02



## బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

- రాష్ట్ర నేతలకు రాహుల్ హామీ

02



# రాజ్యసభకు వక్ఫ్ బిల్లు

వక్ఫ్ బోర్డుకు ఉన్న అపరిమిత అధికారాలను కట్టడి చేసేందుకు కేంద్రప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును తీసుకువచ్చింది. అయితే ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టగా.. సుదీర్ఘ చర్చ తర్వాత ఆమోదం పొందింది. ఇక గురువారం ఈ వక్ఫ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. రాజ్యసభలోనూ ఈ వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య తీవ్ర మాటల యుద్ధం నడిచింది. అయితే ఇండియా కూటమిలోని వివిధ పార్టీల తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ లోక్‌సభలో మెజార్టీ ఉన్న ఎన్డీఏ కూటమి బుధవారం వక్ఫ్ సవరణ బిల్లు 2025ను ఆమోదించింది. ఈ బిల్లుకు అనుకూలంగా 288 ఓట్లు, వ్యతిరేకంగా 232 ఓట్లు రాగా.. ప్రతిపక్ష సభ్యులు ఈ బిల్లుకు 100కు పైగా సవరణలను ప్రతిపాదించగా వాటన్నింటినీ తిరస్కరించారు.

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 :** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల

మిగతా 2 లో

## గచ్చీబౌలి భూములపై సర్కారుకు షాక్

- చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
- ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది.

మిగతా 2 లో



## మోడి వైఖరి వీడాలి

- హైకోర్టు చీవాట్లు పెడుతున్నా.. రేవంత్ బుద్ధి మారటం లేదు
- మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

02

## వక్ఫ్ బోర్డు తీరుపై హైకోర్టు ఆగ్రహం

- ఖురాన్ స్ఫూర్తికి విరుద్ధమన్న జడ్జి



02

## సుప్రీం ఆదేశాలను పాటిస్తాం



- కోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తాం
- కోర్టులపై పూర్తి విశ్వాసం ఉంది..
- న్యాయం గెలుస్తుంది
- స్పష్టం చేసిన మంత్రులు

02




## పీపీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త

ఉచితంగా నామినీ చేర్పులు, మార్పులు

04

## నకిలీ వీడియోలతో దుష్ప్రచారం

యూనివర్శిటీలో విద్యార్థుల నిరసనల నకిలీ వీడియోలు వ్యాప్తి

బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు



02



## దొంగహామీలతో మోసం చేశారు

- గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

03

## నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు

పేల్చేస్తామంటూ ఫేక్‌మెయిల్ ■ రంగంలోకి బాంబ్‌స్క్వాడ్



02

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY




# వక్ఫ్ బోర్డు తీరుపై హైకోర్టు ఆగ్రహం

## ఖురాన్ స్ఫూర్తికి విరుద్ధమన్న జడ్జి

హైదరాబాద్,ఏప్రిల్3: దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుపై చర్చ జరుగుతున్న వేళ దాని తీరుపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని జస్టిస్ నగేశ్ భీమపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వక్ఫ్ బోర్డు అమలు చేయక పోవడంపై సీరియస్ అయ్యారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయట్లేదని జస్టిస్ నగేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్‌లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి ఖురాన్‌లోని అంశాలు చదివి వినిపించారు. అలాగే పిటిషనర్లు సైతం ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారని వ్యాఖ్యానించారు.వక్ఫ్‌బోర్డుపై హైకోర్టులో గతేడాది పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ముఖ్యంగా ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకోవాలని పిటిషినర్ కోర్టును ఆశ్రయించారు. అయితే ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. గతేడాది మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇబాదత్ ఖానాను స్వాధీనం చేసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఇబాదత్ ఖానా నిర్వహణకు కమిటీ- వేయాలని సూచించింది. ఈ నిర్వహణ కమిటీ-లో ఈక్వల్ మెంబర్స్‌కు చోటు- కల్పించాలని ఆదేశించింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును వక్ఫ్ బోర్డు పెడచెవిన పెట్టింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది. దీనిపై పిటిషనర్ మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. వక్ఫ్ బోర్డు తీరుపై మండిపడింది.

# చార్మినార్ నుంచి ఊడిపడ్డ పెచ్చులు



హైదరాబాద్,ఏప్రిల్3 : చార్మినార్ వద్ద పెనుప్రమాదం తప్పింది. గురువారం నగరంలో పడిన భారీ వర్షానికి భాగ్యలక్ష్మి ఆలయం వైపున మినార్ నుంచి పెచ్చులూడి పడ్డాయి. దీంతో పర్యాటకులు భయాందోళనకు గురై.. పరుగులు తీశారు. గతంలో రిపేర్ చేసిన మినార్ నుంచి పెచ్చులూడిపడినట్లు నిర్ధారణ అయింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఊడిపోయిన పెచ్చులను తీసి వేసి అక్కడ క్లీన్ చేశారు. పెచ్చులూడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. మినార్‌కు మరోమారు మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లో ఇవాళ అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం నుంచి ఉరుములతో, మెరుపులతో భారీగా వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది. హైదరాబాద్లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి. పంజాగుట్ట- ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలిపోయింది. అయితే ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.

# కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, ఏప్రిల్ 3 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

**న్యూఢిల్లీ,ఏప్రిల్3 :** బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.


# కలెక్టరేట్ పేలుస్తామంటూ మెయిల్

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 3 :** జిల్లా కలెక్టరేట్‌కి బాంబు బెదిరింపు కలకలం రేపింది. కలెక్టర్ మెయిల్ కి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. మధ్యాహ్నం 03:30 గంటలకు కలెక్టరేట్ ని పేలుస్తామని బెదిరింపు మెయిల్ వచ్చినట్లు- అధికారులు గుర్తించారు. దీంతో కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. బాంబు బెదిరింపుపై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ అక్కడికి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల అనంతరం ఫేక్ బెదిరింపు మెయిల్ అని కలెక్టర్ ఆఫీస్ ఈవో చంద్రశేఖర్ తేల్చారు. ముప్పల లక్ష్మీనారాయణ పేరుతో మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తి మెయిల్లో అల్లాహు అక్బర్ అని పెట్టినట్లు తెలిపారు.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

మొదటి పేజీ తరువాయి

అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే



ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమే-రకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.



# గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

మొదటి పేజీ తరువాయి

మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# నకిలీ వీడియోలతో దుష్ప్రచారం

## బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు



**హైదరాబాద్,ఏప్రిల్ 3 :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి. నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారాయి. అయితే యూనివర్శిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు. దిలీప్, క్రిశాంక్ ఇద్దరూ హెచ్‌సీయూ అధికారులను సంప్రదించకుండా వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు- పోలీసులు విచారణలో గుర్తించారు. ప్రజల్లో అశాంతిని కలించేలా, ప్రజలను రెచ్చగొట్టేలా భూముల వివాదంపై ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో పోస్టులు పెట్టారని తెలిపారు. వీరిపై వివిధసెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# హెచ్‌సియూ భూముల వ్యవహారం

## సచివాలయ ముట్టడికి లెఫ్ట్ విద్యార్థుల యత్నం

**హైదరాబాద్,ఏప్రిల్3 :** కంచ గచ్చిబౌలిలోని భూముల వివాదం నేపథ్యంలో తెలంగాణ సచివాలయం ముట్టడికి వామపక్ష విద్యార్థి సంఘాలు యత్నించాయి. ప్రభుత్వ విధానాలను తూర్పార బడుతూ నినాదాలు చేశారు. హెచ్‌సీయూ భూములను కాపాడాలంటూ విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పీఎస్‌లకు తరలించారు. మరోవైపు హెచ్‌సీయూ వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసనకారులు ఆందోళనకు దిగారు. లోపల జరుగుతున్న పనులను అడ్డుకుంటామన్నారు. హెచ్‌సీయూ ప్రధాన గేటు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిరసనల నేపథ్యంలో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడ మోహరించారు.

# సుప్రీం ఆదేశాలను పాటిస్తాం

**హైదరాబాద్,ఏప్రిల్ 3:** సుప్రీంత ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ-, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ఐఈ÷ఖ భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ-ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ- వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది. ఫారెస్ట్ ను నాశనం చేసే కార్యక్రమం జరుగుతోంది. చెట్లు-.. నెమళ్ళు.. పక్షులు.. వన్య ప్రాణులు ఉన్నాయి. వంద ఎకరాలను ఎలా కొట్టేశారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సీఎస్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మంత్రులు స్పందించారు. సుప్రీం ఆదేశాలు పాటిస్తామని అన్నారు.

# తెలంగాణలో పలు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 3 :** తెలంగాణలో పలు జిల్లాలో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఇదిలావుంటే మధ్యాహ్నం భారీ వర్షంతో తడిసి ముద్దయిన నగరంలో సాయంత్రం 5.30 గంటలకు వర్షంమళ్లీ మొదలైంది. రెండు గంటల సమయంలో అరగంట పాటు పడి విధ్వంసం సృష్టించింది. అకాల వర్షాలు జనాన్ని అతలాకుతలం చేసింది. కొద్దిసేపు ఆగిన వర్షం మళ్లీ మొదలైంది. అప్పటికే హైదరాబాద్ రహదారులన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అనేక చోట్ల ట్రాఫిక్ స్థంభించిపోయింది. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే హైదరాబాద్ లోని అనేక ప్రాంతాల్లో వర్షం కురిసింది. అరగంట నుంచి కుండ పోత వర్షం పడి.. ఖైరతాబాద్ వద్ద ఓ భారీ వృక్షం కూలింది. ఛాదర్‌ఘాట్ వద్ద ట్రాఫిక్ నరకాన్ని చూపిస్తుంది. నగర వ్యాప్తంగా లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అనేక చోట్ల డ్రైనేజీ నీరు ఉప్పొంగి రహదారులపై పొంగి పొరలుతూ దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు. మ్యాన్‌హోల్స్ మూతలను ఎవరూ తొందరపడి తెరవద్దంటూ అధికారులు ఆదేశించారు. పోలీసులు కూడా రోడ్లపైనే ఉండి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్, మాదాపూర్, కొండాపూర్, కూకట్‌పల్లి, సరూర్ నగర్, దిల్‌సుఖ్ నగర్, ఎల్‌బి నగర్.,. ఇతర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
శుక్రవారం
4 ఏప్రిల్ 2025



# హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి

## హైకోర్టు చీవాట్లు పెడుతున్నా.. రేవంత్ బుద్ధి మారటం లేదు
## మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్, ఏప్రిల 3 :** హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హై కోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్ కాదు ప్రజా సేవకుడని అన్నారు. అర్థరాత్రి బుల్డోజర్లతో హెచ్‌సీయూ యూనివర్సిటీలోకి ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని చెప్పారు. భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు చులకనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హైదరాబాద్‌లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని నిలదీశారు. హెచ్‌సీయూలో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చిబౌలి భూములను ఎవరు కొన్న ఇబ్బందులు పడాల్సివస్తుందని కేటీఆర్ చెప్పారు. మూడేళ్లలో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలపై ఇదే తమ కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎవరైనా ఆ భూములు కొంటే మళ్లీ వెనక్కు తీసుకుంటామని తేల్చిచెప్పారు. అద్భుతమైన పార్క్‌గా మార్చి హెచ్‌సీయూకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రియల్ ఎస్టేట్ ఆలోచన అని విమర్శించారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తాము ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములంటే ప్రజలవి.. సీఎం ధర్మకర్త మాత్రమేనని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిపోయి.. ప్రభుత్వ పెద్దలు ఇష్టమొచ్చినట్లుగా చేస్తామంటే కుదరదని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ధీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య స్ఫూర్తి అని కేటీఆర్ తెలిపారు. నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన కొమురయ్య తెలంగాణ సమాజంలోని పోరాటతత్వానికి నిదర్శనమని ఉద్ఘాటించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారని కేటీఆర్ అన్నారు.



## బిఆర్‌ఎస్ రజతోత్సవ గీతం ఆవిష్కరించిన కెసిఆర్

**గజ్వేల్,ఏప్రిల్3 :** బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి - గులాబీల జెండ పట్టి బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్‌తో పాటు- ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దొంగహామీలతో ప్రజలను మోసం చేశారు
### గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు
### మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్3 :** దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు- చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు-, మంచినీటి సరఫరా ఏర్పాటు, పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. రైతు బంధు వర్ష కాలంలో 8 వేల కోట్లు-, యాసంగిలో 4 వేల కోట్లను ప్రజలకు ఎగ్గొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి.. కరోనా సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి కుటు-ంబ ఆదాయమే ముఖ్యం.. అయితే లూటీ- లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ- పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటు-న్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు.. కేసీఆర్ కిట్టు-, రమజాన్ టోఫా, రైతు బంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు బంద్ చేశారని మండిపడ్డారు. గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే రేవంత్ రెడ్డి పని.. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన రేవంత్ రెడ్డి.. 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మోసం చేశారు.. దమ్ముంటే గన్మెన్లు, పోలీసులు లేకుండా బోయిన్ గుట్ట తండాకురా...రుణమాఫీ అయిందా లేదా చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు
### విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్

**హైదరాబాద్, ఏప్రిల్ 3 :** హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన

**హైదరాబాద్,ఏప్రిల్3 :** హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ రంగనాథ్ దృష్టి పెట్టారు. గాజులరామారం క్వారీపై కొంతమంది హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్వారీ లీజు ముగిసినా.. స్థలాన్ని ఖాళీ చేయకుండా కొంతమంది కబ్జాకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో విచారించారు. దీని పక్కనే కబ్జాలో ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థలాలను కూడా పరిశీలించారు. 400 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి మండలం నల్లగండల చెరువునాలాలో పోసిన మట్టిని తొలగించాలని వెర్టెక్స్ నిర్మాణ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా గోపన్నపల్లిలో మేల్లకుంట, పుప్పాల గూడలోని మామసాని కుంటలు కబ్జాకు గురయ్యాయని కంప్లెయింట్ రావడంతో వాటిని కూడా పరిశీలించారు..

## తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీ
### నేడు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్న మున్సిపల్ అధికారులు

**తిరుపతి,ఏప్రిల్3 :** తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీకి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ సిద్ధమైంది.. దీనికోసం శుక్రవారం మున్సిపల్ శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు .. మాస్టర్ ప్లాన్, రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను త్వరితగతిన జారీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఉదయం నుంచి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత పాల్గొననున్నారు.. టీడీఆర్ బాండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేయించడం, ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం స్వయంగా డ్రైవ్ లో పాల్గొననున్నారు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్.. టీ-డీఆర్ బాండ్లు పొందాల్సిన వారు స్పెషల్ డ్రైవ్ కు తగిన డాక్యుమెంట్లతో హాజరుకావాలని మున్సిపల్ శాఖ సమాచారం చేరవేసింది.. కాగా, టీడీఆర్ బాండ్ల జారీలో ఆలస్యం లేకుండా నిర్దిష్టమైన గడువు విధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.. టీడీఆర్ జారీలో మాన్యువల్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు-.. ఇక నుంచి టీ-డీఆర్ బాండ్ల ధరఖాస్తులు, బాండ్ల జారీ కూడా ఆన్‌లైన్‌లో చేయాలని మున్సిపల్‌శాఖ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.

## అంతరాష్ట్ర చెక్ పోస్ట్‌పై ఏసీబీ సోదాలు




**ఉద్యమ కెరటం, వాంకిడి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ పై బుధవారం రాత్రి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతాలకు నిత్యం వేలాది వాహనాల నుండి రవాణా శాఖ అధికారులు చేతివాటానికి పాల్పడుతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు వాంకిడి చెక్ పోస్ట్ పై ఆకస్మికంగా దాడులు నిర్వహించినట్లు తెలుస్తుంది. ఏ ఎం వి ఐ అధికారిని విచారణ జరిపి లెక్కకు మించిన నగదు రూపాయలు 45 వేల ను సీజ్ చేసినట్లు సమాచారం. ఎసిబి అధికారుల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ప్రైవేట్ వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. ఆకస్మికంగా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించడంతో చెక్ పోస్ట్ ప్రాంతమంతా నిర్మానుషంగా మారింది.

## కలెక్టరేట్ పేలుస్తామంటూ ఫేక్ మెయిల్

**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 3 :** జిల్లా కలెక్టరేట్ కి బాంబు బెదిరింపు కలకలం రేపింది. కలెక్టర్ మెయిల్ కి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. మధ్యాహ్నం 03:30 గంటలకు కలెక్టరేట్ ని పేలుస్తామని బెదిరింపు మెయిల్ వచ్చినట్లు- అధికారులు గుర్తించారు. దీంతో కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. బాంబు బెదిరింపుపై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ అక్కడికి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల అనంతరం ఫేక్ బెదిరింపు మెయిల్ అని కలెక్టర్ ఆఫీస్ ఈవో చంద్రశేఖర్ తేల్చారు. ముప్పల లక్ష్మీనారాయణ పేరుతో మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తి మెయిల్లో అల్లాహు అక్బర్ అని పెట్టినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

- ఉరుములు,మెరుపులతో భారీ వాన
- పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,ఏప్రిల్3 :** రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యురీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను



పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా రపూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

## ముగిసిన ఇరుపక్షాల వాదనలు

## తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 3 :** తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరఫున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరఫున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

## సంపాదకీయం



# హద్దుల్లో ఉంటూ పాలన సాగించాలి!

ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢిల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్దతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢిల్లీకి వెళ్లారు. ధర్మయుద్ధం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ధి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగుతున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండదు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి.ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి.



# బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 :** ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు– థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.






# శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

## హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్



**హైదరాబాద్, ఏప్రిల3 :** శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. 24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.



# సంఘ భవనం ప్రహరీ, హైమాస్ట్ లైట్ ఏర్పాటుకృషి

**కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్**

**ఉద్యమ, కెరటం నేరడిగొండ :** ఇచ్చోడ మండలంలోని కొకస్ మన్నూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం వద్ద ప్రహరీగోడ తోపాటు హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు కృషి చేస్తానని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు.ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోపుల శివ కుమార్ ఆధ్వర్యంలో గురువారం కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం కమిటీ ఆయనను తన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సంఘం భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రహరీ గోడ నిర్మాణంకు తన వంతు కృషి తప్పకుండా చేస్తానని, త్వరలోనే ఎస్.డీ.ఎఫ్. నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, ఈ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణంకు తానే ముందుండి భూమి పూజ చేసి పనులను ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. అదే రోజు హైమాస్ లైట్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. గ్రామ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం కమిటీ సభ్యులను కూడా శాలువాలతో గజేందర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కాండ్లి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవీందర్, కోశాధికారి నరాల రాజేశ్వర్, సలహా సభ్యులు గోపుల సత్యనారాయణ, కాండ్లి గణేశ్, కాగితపు నారాయణ, బలుగురి చిన్న గంగయ్య, నరాల శిరీష్, బలుగురి పెద్ద గంగయ్య, సిద్గిరి దత్తు, కాగితపు నారాయణ పాల్గొన్నారు.

**హనుమాన్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా**

హనుమాన్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండలంలోని శంక్రపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన,శిఖర పూజ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో (శ్రీశ్రీలింబామహారాజ్) సురేష్ మహారాజ్ సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆడే గజేందర్,ను శాలువాతో సన్మానించారు.ఆయన మాట్లాడుతూ ఆలయా (షెడ్) నిర్మాణ%శీ% కోసం రూ. 05 లక్షలతో,నీటి సౌకర్యం కోసం బోర్ వేస్తాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను కలెక్టర్ రాజర్శి షా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, బానిస బంధాల నుంచి , వెట్టి చాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. నైజాం కుట్రలతో చిందిన దొడ్డి కొమ రయ్య రక్తంతో తెలంగాణ రక్త సిక్తమైందని, బాంచెన్ దొర కాల్ మొక్తా అంటూ దొర పెత్తనంలో నలిగిన వాళ్లను బందూకులు చెత బట్టి పోరాడే దిశగా నడిపించిన ధీరుడు కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్,ఆర్డీఓ వినోద్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రాజాలింగు, గొల్ల కురుమలు సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్



**ఉద్యమ కెరటం, తాండూర్:** హెచ్సీయూ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపి హైదరాబాద్ వెళుతున్న తాండూర్ మండల బీజేవైఎం నాయకులను తాండూర్ పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం తాండూర్ మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, ప్రధాన కార్యదర్శి అరికెల శంకర్ లు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను పక్కగా అమలు చేస్తా అని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం హెచ్‌సీయూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అడవి భూములను అక్రమంగా అభివృద్ధి పేరు చెప్పి రియల్‌ఎస్టేట్ చేస్తుందన్నారు. కమీషన్ల పేరుతో సొమ్ము కాజెసుకోవాలని హైదరాబాదు నగరానికి గుండెకాయలాంటి హెచ్ సి యు యుగచ్చిబౌలి కంచె అడవి ప్రాంతాన్ని నరికివేయడం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అక్రమంగా కొల్లగొడుతున్న నేపథ్యంలో యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్నటి వంటి పోరాటానికి మద్దతు తెలిపేందుకు వెళ్తున్న తమను తాండూర్ పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేయడం ఏంటి అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. తల్లిలాంటి (ప్రకృతి) అడవులను నరికివేయడం సరి కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దిక్కుమాలిన చర్యలని వెనక్కి తీసుకునేవరకు మా పోరాటం ఆగదని భారతీయ జనతా యువమోర్చా నాయకులు హెచ్చరించారు.

# ఏబీవీపీ నాయకుల అరెస్ట్...



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని ఈరోజు పూర్వ ఏబీవీపీ నాయకులను గురువారం ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చినట్టు బెజ్జూర్ ఎస్సై కొట్టే ప్రవీణ్ తెలిపారు. అరెస్టు చేసిన వారిలో ఏబీవీపీ పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మెర బాలకృష్ణ యాదవ్, వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోల్క వెంకటేష్, కౌటాల బాగ్ కన్వీనర్ సాయి ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మెర బాలకృష్ణ మాట్లాడుతూ గురువారం ఏబీవీపీ రాష్ట్ర శాఖ తలపెట్టగా, ముందస్తుగా అరెస్ట్ చేశారన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, కచ్చితంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని కాపాడుకోవడం తమకు తెలుసన్నారు. విద్యార్థులపై పోలీసుల దాడి, యూనివర్సిటీలోకి జేసీబీలతో చొరబడి విద్యార్థులను జీవరాశులను భయభ్రాంతులకు గురిచేయటం అమానుష చర్య అన్నారు.



# ప్రణాళికతో కష్టపడి యూనివర్సిటీలో సీట్ సంపాదించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** ప్రతి అభ్యర్థి ఒక పట్టుదల క్రమశిక్షణ తీవ్రతపనతో మంచి ప్రణాళికతో కష్టపడి యూనివర్సిటీలో సీట్,సంపాదించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం స్థానిక ఎంసెట్ ఫౌండేషన్ కోర్స్ బ్యాచ్ ని సందర్శించి , బిసి స్టడీ సర్కిల్ ఆదిలాబాద్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 30 నమూనా పరీక్షలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభ్యర్థు లకు పలు సూచనలు సలహాలు చేశారు.అదేవిధంగా బిసి స్టడీ సర్కిల్ ఆదిలాబాద్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఏర్పాటుచేసిన 30 నమూనా పరీక్షలు పరిశీలించి మంచిగా రాయాలని తెలిపారు.రోజు ఒక నమూనా పరీక్ష 30 రోజులపాటుగా రాయడం వలన ప్రతి అభ్యర్థికి మంచి అవగాహన కలిగి ఎంసెట్లో మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఐఈఓ గణేష్ జాదవ్ , ఫ్యాకల్టీ సిబ్బంది ఎంసెట్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ (బోథ్):** వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో నెలకొన్న సమస్యల తోపాటు హమాలీల సమస్యల పరిష్కరించాలని,జొన్నలు కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగారెడ్డి, జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాడే ఉత్తం ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా,ను కలసి అయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్బంగా సమస్యలను విన్న కలెక్టర్ సానుకూలంగా స్పందించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమస్యలు ,జొన్నల కొనుగోలు కేంద్రాలు అతి త్వరలో ఏర్పాటు చేస్తానని హమీ ఇవ్వడం జరిగిందని చైర్మన్ లు విలేకరులకు తెలిపారు.

# డీఈవోగా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా డీడీ అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి ఏనుగు శ్రీనివాస్ రెడ్డి గురువారం జిల్లా విద్యా శాఖ అధికారిగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఈఓగా విధులు నిర్వహిస్తున్న టీ ప్రణిత ఇటీవల ఉద్యోగ విరమణ పొందగా, ఆ స్థానంలో శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా విద్యా శాఖ అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు, విద్యా శాఖ అభివృద్ధికి తమ వంతూ కృషి చేస్తానని అన్నారు.

# ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆదిలాబాద్**

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** ఓపెన్ స్కూల్ సోసైటి ద్వారా జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే. శ్యామల దేవి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ చాంబర్ లో వివిధ పరీక్ష నిర్వహణ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలకు 623 మంది, ఇంటర్మీడియట్ పరీక్షల కు 465 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ నెల 20 నుండి 26 వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మధ్యాహ్నం 2:30 గం టల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పదవ తరగతి (3) ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం(2) పరీక్ష కేంద్రాలను ఆదిలాబాద్,ఉట్నూర్ మండలకేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులు గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు 26 నుండి వచ్చే నెల 3 వరకు ప్రభుత్వ జూనియర్ కళశాల (బాలికలు) ఆదిలాబాద్ లో నిర్వహించబడునని జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్. అశోక్, పరీక్షలకు సంబందించిన వివరాలను వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూశాఖ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, పోస్టల్, డీవై, డీఎంహెచ్‌వో, డీఐఈవో, ఆర్టీసీ జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మాదారంలో మంచినీటి కష్టాలు

**మారని సింగరేణి తీరు**



ఉద్యమ కెరటం, తాండూర్: తాండూర్ మండలం సింగరేణి ప్రాంతమైన మాదారం టౌన్ షిప్ లో మంచినీటి కష్టాలు ప్రతినెలకోసారి తప్పడం లేదు. మూతపడ్డ ఎంవీకే వన్ ఇంక్లైన్ నుండి మాదారం ఫిల్టర్ బెల్ట్ కు సరఫరా చేసే పంపు మోటర్ తరచూ కాలిపోవడంతో కాలనీవాసులు మంచినీళ్లు కోసం చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది .మోటారు మరమ్మతు పనులు మళ్లీ రెండు మూడు రోజులు పట్టే అవకాశాలు ఉన్నందున అప్పటివరకు మంచినీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రత్యామ్నాయ కోసం కార్మిక కాలనీలో వాటర్ ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి టార్గెట్ లక్ష్యం కోసం కార్మికులతో శ్రమిస్తున్న అధికారులు వారి సమస్యలను మాత్రం పట్టించుకోవడంలేదని కార్మిక కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. వేసవి కాలాన్ని ముందుగా అర్థం చేసుకొని మళ్లీ మంచినీటి కష్టాలు రాకుండా ఉండేందుకు సంబంధిత సింగరేణి అధికారులు ముందస్తు ప్రణాళికతో కార్మిక కాలనీలో మంచినీటి ఇబ్బంది రాకుండా చూడాలని కార్మిక కుటుంబాలు సింగరేణి అధికారులను వేడుకుంటున్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

## జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్



ఉద్యమ కెరటం, మంచిర్యాల: నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం భూమి బుక్తి విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయ భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురైన ప్రజల ఆత్మగౌరవం భూమి భుక్తి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో దొడ్డి కొమురయ్య విరోచిత పోరటం చేశారని ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసారని తెలిపారు. దేశ స్వతంత్ర ప్రజల సంక్షేమం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలనే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి జిల్లా వైద్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చైతన్యలో గ్రాడ్యుయేషన్ డే

**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ లో గల చైతన్య పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. యూకేజీ పూర్తి చేసిన 1వ తరగతిలో ప్రవేశిస్తున్న విద్యార్థులు 5వ తరగతి పూర్తి చేసుకుని 6వ తరగతిలో అడిగిడుతున్న విద్యార్థులకు పాఠశాల ఏజీఎం అరవింద రెడ్డి, ప్రిన్సిపాల్ అయూబ్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం ఎ. జీ.ఎమ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని, ఆత్మ ధైర్యాన్ని,జీవితంలో విజయాలు సాధించే దిశలో ప్రోత్సాహాన్ని కలిగించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు జయశ్రీ, రోజా రాణి, ఇన్చార్జులు అనగామాత, కృష్ణవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**ఉద్యమ కెరటం, నర్సాపూర్(జీ):** చల్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా, ప్రభుత్వ సహాయం రూ.18 వేలు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చొరవతో బీజేపీ మండల నాయకుడు ఠాకుర్ అర్జున్ అందించారు. ఈ కార్యక్రమంలో సయాన్న, మహిపాల్, ప్రవీణ్, ప్రణీత్, వినోద్ పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బంది దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులలో నిజాయితీగా బాధితులకు న్యాయం చేకూరే విధంగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల్లో చార్జి షీటు దాఖలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా పోక్సో కేసులలో నిర్ణీత సమయాలలో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, సిఐలు బి సునీల్ కుమార్, కరుణాకర్, శ్రీనివాస్, ప్రనయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**ఉద్యమ కెరటం, నేరడిగొండ :** మండలకేంద్రానికి చెందిన అయ్యూబ్ బేగ్ సోదరుడు అజ్మత్ బేగ్ అనారోగ్యంతో గురువారం మృతి చెందగా, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ బాధ్యుడు ఆడే గజేందర్ తోపాటు నాయకులు ఆడే వసంత్ రావ్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఎండి సద్దాం, బద్దం పోత రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంతక్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేలా కృషి చేస్తన్నని అన్నారు. ఆయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# పీఏసీఎస్‌లను సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సమర్థవంతమైన కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో ని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అదనపు జిల్లా కలెక్టర్ సభావాత్ మోతిలాల్ తో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పునర్వ్యవస్థీకరించడం జరిగింద ని నూతనంగా ఏర్పడిన సంఘాల సమస్యలతో సమర్థవంతమైన కార్యకలాపాలు నిర్వహించాలని తెలిపారు. గోదాముల నిర్వహణ, స్వల్పకాలిక,దీర్ఘకాలిక రుణాల నిర్వహణ, ఇతర సంఘాల నిధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి జిల్లా సహకార అధికారి మోహన్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు రేషన్ బియ్యం ఇవ్వండి

## ప్రభుత్వ భూములను కాపాడండి

### ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి:** బెల్లంపల్లి పట్టణంలో గురువారం సన్నబియ్యం పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే గడ్డం వినోద్, కలెక్టర్ కుమార్ దీపక్‌కు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య), (ఎంసీపీఐ(యు)) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేయాలని, భూ కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉగాది పర్వదిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం హర్షనీయమని, కానీ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయకపోవడం వల్ల లబ్ధిదారులకు చాలా నష్టం వాటిల్లిందని, అలాగే కొంతమంది పేర్లను యాడ్ చేసుకున్నప్పటికీ ఉన్న రేషన్ కార్డు లో ఆ పేర్లు రాకపోవడం వల్ల లబ్ధిదారులకు లబ్ధి చేకూరడం లేదన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు కబ్జా చేస్తున్నారని, అధికారులకు సైతం ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసిన కబ్జాదారులపై చర్య తీసుకోకపోవడం చాలా బాధాకరమని, భూకబ్జాదారులపై పీడీ యాక్ట్ పెట్టాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, నాయకులు రాజశేఖర్,శ్రీనివాస్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** ప్రజావాణి కార్యక్రమంలో అందించిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గురువారం కలెక్టర్ కుమార్ దీ పక్ పేర్కొన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయ భావన సముదాయంలో జిల్లా కలెక్టర్ స మావేశ మందిరంలో అదనపు జిల్లా కలెక్టర్ సబవాత్ మోతీలాలతో కలిసి జిల్లా అధికారుల తో ప్రజావాణి దర ఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా,మండల, గ్రామం స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం తో పా టు రాష్ట్రస్థాయిలో జిల్లాకు సంబంధించి వస్తున్న దరఖాస్తుల పై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన సమస్య పరిష్కరించే విధంగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణిలో త్రాగునీరు, పోడు భూ ములు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పింఛన్లు, అంతర్గత రహదారులుతదితర అంశాల కు సంబంధించిన దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్రస్థాయి లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు అందిన దరఖాస్తులను ఆయా ప్రాంతాల పరిధిలో అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నిర్ణీత గడువులోపుగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం మండల సబ్ డివిజన్ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందుతున్న దరఖాస్తులలో పొందపరచిన విషయాన్ని పరిశీలించి రెవెన్యూ రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వివాద భూమి స్వాధీనం

**ఉద్యమ కెరటం, తాండూర్:**తాండూర్ తహసీల్దార్ ఆదేశానుసారం, తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారు లోని సర్వే నంబర్ 79లోని వివాదంలో ఉన్న బందెల దొడ్డి స్థలాన్ని తహసీల్దార్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. తాండూర్ మండలం కొత్తపల్లి శివారులో 79 సర్వే నెంబర్ లో 0.0150 లో పూర్వం నుండి ప్రభుత్వ బందెలా దొడ్డికి వినియోగిస్తున్నారు. కానీ గత 4 సంవత్సరాలనుండి ఇట్టి స్థలం తనదని పెరుగు గంగయ్య గ్రామ పంచాయితీ కొత్తపల్లి అధికారులను, సిబ్బంది ని ఇట్టి స్థలము లో విధులకు ఆటంకం కలిగిస్తున్నారు. కానీ శుక్రవారం మండల గిర్ధవర్, తాండూర్ మోకా పై వెళ్లి, కోలుతలు వేయించి, రికార్డలను పరిశీలన చేసి ఇట్టి స్థలం ప్రభుత్వ బందెల దొడ్డి దనియు నిర్ధారణ కు వచ్చి పెరుగు గంగయ్య మరియు వారి కుటుంబానికి ఇట్టి విషయం వివరించారు. ఇట్టి స్థలం ను ప్రభుత్వ అధీనం లో తీసుకొని తదుపరి చర్య కై తహసీల్దార్ తాండూర్ నివేదిక సమర్పించనున్నట్లు గిర్ధవర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ గిర్ధవర్ ఏ జాజోద్దీన్ తాండూర్ ఎంపీ ఓ అనిల్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ మెరుగు లక్ష్మణ్, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# అర్హులందరికీ సన్న బియ్యం

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ (తిర్యాణి ):** జిల్లాలో రేషన్ కార్డు కలిగి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని తిర్యాణి మండలం రొంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధులపట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రం లో ఎన్.క్యూ.ఎ.ఎస్. సర్టిఫికేట్ కొరకు కల్పించవలసిన మౌలిక వసతులు పరిశీలించారు. తిర్యాణి గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయము ప్రాంగణములో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటి సానిటేషన్ సెంటర్ నిర్మాణ



పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మంధగూడ గ్రామ పంచాయతి పరిధి లోని చింతలమాదార గ్రామములో నిర్మించిన అంగన్ వాడి కేంద్రంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, గిరిజన సంక్షేమ శాఖ ఎ.ఈ., మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఉద్యమ కెరటం, వాంకిడి :** జిల్లాలోని అర్హత గల ప్రతి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం వాంకిడి మండలం ఘాట్ జనగాం గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, కార్డుదారులు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గతంలో ప్రజాపాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలలో రేషన్ కార్డుల కొరకు, కార్డులలో పేర్లు మార్పు లు, చేర్పుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. సన్న బియ్యం ప్రతి కార్డుదారుడికి అందజేసేందుకు జిల్లాలో అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం పేదలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. పేద కుటుంబంపై ఎలాంటి భారం ఉండదని, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, కార్డుదారులు చౌక ధరల దుకాణాల వద్ద క్రమ పద్ధతిలో వచ్చి సన్న బియ్యం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు, తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన దళిత సంఘాలు

## బుద్ధగయ మహాబోధి విహార్ బౌద్ధులకు అప్ప చెప్పాలని డిమాండ్





**ఉద్యమ కెరటం, వాంకిడి :** బీహార్ రాష్ట్రంలోని గాయ జిల్లాలోనీ బుద్ధగయ మహాబోధి విహార్ బౌద్ధులకు వెంటనే అప్పుజెప్పాలని బిక్కు సంఘ్, భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, రామాబాయి మహిళ మండలి డిమాండ్ చేశాయి. దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ నుండి మండల కేంద్రములోని పలు వాడల్లో శాంతి ర్యాలీ నిర్వహించారు. బౌద్ధులకు సంబధించిన బుద్ధ గయ మహాబోధి విహార్ బౌద్ధులకు వెంటనే అప్పాజెప్పలని డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రంలో బుద్ధ విహార్ అభివృద్ధి కోసం 1949 సంవత్సరంలో నిర్మించిన బి టీ యాక్ట్ ని రద్దు చేయని నినాదించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ బిక్కు సంఘ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంతే భరద్వాజ్ మాట్లాడుతూ బౌద్ధులకు చెందిన బౌద్ధ బీహార్లో బ్రాహ్మణులు దొంగ చాటున చొరబడి కబ్జాకు పాల్పడి పూజ కార్యక్రమాలు నిర్వహించడం బాధాకరమని అన్నారు. భారత దేశం లో హిందువుల మందిరాలు హిందువులకు,ముస్లింల మజిద్ లు ముస్లింలకు,పాస్టర్లకు చర్చిలు ఇలా ఎవరి మందిరాలు వారికి ఉండగా బౌద్ధుల మందిరంలో బ్రాహ్మణులు చొరబడి హిందువులు దేవతలకు సంభంధించిన పూజలు చూస్తున్నారని వెంటనే వాటిని ఆపి బౌద్ధులకు అప్పజెప్పి భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు జయరాం, రామానాయి మహిళ మండలి అధ్యక్షురాలు గంగుబాయి, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు విలాస్, మహాత్మా రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, నాయకులు శ్యామ్ రావు దొండుజి దుర్గె, హిరిశన్, పాండుజి, రాజేశ్వర్, శ్యామ్ రావు లాహుజి దుర్గే, జాడే రోషన్, అరుణ్, బాల్వంత్, పేంటు, సిద్దార్థ యువజన సంఘం నాయకులు, మహిళ మండలి సభ్యులకు కమల, బిజ్జు బాయి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకం



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, యాదవ కుల సంఘ నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘ నాయకులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వం ప్రధాన కారణమని, 7వ నిజాం కాలంలో తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులలో ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాన్ని నడిపించారని అన్నారు. అణిచివేతకు గురవుతున్న ప్రజల విముక్తి కోసం వీరోచిత పోరాటం చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, యాదవ సంఘం నాయకులు సురేష్ కుమార్, గోళ్ళ వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు రూప్ నార్ రమేష్, శంకర్, మారుతి యాదవ సంఘం నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బైకుతో ఢీ కొట్టిన మైనర్ : తండ్రిపై కేసు

**ఉద్యమ కెరటం, మందమర్రి:** మందమర్రి పట్టణంలో ని పాత బస్టాండ్ ఏరియా లో శివాని స్కూల్ ఎదురుగా బుధవారం పుప్పాల రవి, అతని భార్య రజితతో కలసి ద్విచక్ర వాహనంపై ఫస్ట్ జోన్‌వైపు వెళ్తుండగా, పదో తరగతి చదువుతున్న బాలుడు ద్విచక్ర వాహనం అతి వేగంగా వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో రజిత తలకు, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి కుమారుడు వినోద్ ఫిర్యాదు మేరకు గురువారం అదనపు ఎస్సై శ్రీనివాస్ బాలుడికి బైక్ ఇచ్చినందుకు అతని తండ్రిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# ఛత్రపతిని ఆదర్శంగా తీసుకోవాలి

## భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్



**ఉద్యమ కెరటం, వాంకిడి :** సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రజలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బౌద్ధ మతం గురు భాంతే భరద్వాజ్ , భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ లు అన్నారు. గురువారం జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. హైందవ రాజ్య స్థాపన కోసం మరాఠా సామ్రాజ్యం విస్తరించడాని,అందరికీ సమాన హక్కులు కల్పించాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అరె సంఘం జిల్లా అధ్యక్షుడు బుట్పల్లి జై రాం, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు జైరాం అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు దుర్గం హందరాజ్, సమాజ అధ్యక్షులు విలాస్, రాజేంద్ర ప్రసాద్, నాయకులు శ్యామ్ రావు దిండుజి దుర్గె, విఠల్, రోషన్, విజయ్, హీర్షన్, మనోజ్, అరుణ్, రమేష్, రాజేశ్వర్, నాయకురాలు కమల బాయి, ఇంద్రభాయి, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కల్యాణాన్ని జయప్రదం చేయండి


## మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్



**ఉద్యమ కెరటం, వాంకిడి :** మండలంలోని బంబరా గ్రామపంచాయతీ పరిధి శ్రీ ఆంజనేయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన ఆదివారం నిర్వహిస్తున్న సీతారామ కల్యాణ మహోత్సవానికి విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలో సీతారామ కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఆదివారం రోజున మధ్యాహ్నం 12:15 గంటలకు కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు ఎంగలి రాకేష్, ఆకారపు సతీష్, గ్రామ పటేల్ కొట్నకే దేవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతినిస్ఫూర్తిగా తీసుకోవాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ



**ఉద్యమ కెరటం, వాంకిడి :** ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా గురువారం వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ కు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బాటుపల్లి జైరాం , నాయకులు నాయకులు మండో కార్ అనిల్ , జబోరే గణేష్ ,మల్లయ్య, కమ్లేష్ తదితరులు పాల్గొన్నారు.

www.udyamakeratam.com
ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
శుక్రవారం
4 ఏప్రిల్ 2025




# రైజర్స్ ఢమాల్..

### 120 పరుగులకు హైదరాబాద్ ఆలౌట్
### అయ్యర్, రఘువంశీ, వైభవ్ విజృంభణ
### కోల్‌కతా నైట్‌రైడర్స్ ఘన విజయం

**ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) వరుస ఓటముల పరంపర కొనసాగుతున్నది. సొంత గడ్డపై రాజస్థాన్‌పై విజయం తర్వాత హైదరాబాద్ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమివైపు నిలిచింది. డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 120 పరుగులకే కుప్పకూలింది. ట్రావిస్ హెడ్, అభిషేక్‌శర్మ, ఇషాన్‌కిషన్ సింగిల్ డిజిట్ స్కోర్లకే పెవిలియన్ చేరారు. తొలుత వెంకటేశ్ అయ్యర్, రఘువంశీ అర్ధసెంచరీలతో 200 స్కోరు అందుకున్న కోల్‌కతా..సమిష్టి ప్రదర్శనతో రైజర్స్‌ను కట్టడి చేసింది.**



కోల్‌కతా: నిరుటి సీజన్ టైటిల్ పోరు ప్రత్యర్థులు సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య మ్యాచ్ పూర్తి ఏకపక్షంగా సాగింది. గురువారం చారిత్రక ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా 80 పరుగుల తేడాతో హైదరాబాద్‌పై ఘన విజయం సాధించింది. కేకేఆర్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యఛేదనలో రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు కుప్పకూలింది. క్లాసెన్(33), కమిందు మెండిస్(27) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. వైభవ్ ఆరోరా(3/29), వరుణ్ చక్రవర్తి(3/22) మూడేసి వికెట్లతో విజృంభించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్(29 బంతుల్లో 60, 7ఫోర్లు, 3సిక్స్‌లు), రఘువంశీ(32 బంతుల్లో 50, 5ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీలతో అదరగొట్టారు. మెండిస్(1/4), అన్సారీ(1/25) ఒక్కో వికెట్ తీశారు. హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో తొమ్మిది మంది బ్యాటర్లు క్యాచ్‌ల ద్వారా పెవిలియన్ చేరారు. వైభవ్ అరోరాకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**అయ్యర్, రఘువంశీ అదుర్స్:**

టాస్ గెలిచిన హైదరాబాద్ కెప్టెన్..కోల్‌కతాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ రైజర్స్ బౌలర్లు 16 పరుగులకే కోల్‌కతా ఓపెనర్లు డికాక్(1), నరైన్(7) ఔట్ చేసి మెరుగైన శుభారంభం అందజేశారు. అయితే రఘువంశీ, కెప్టెన్ రహానే(38) ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. ముఖ్యంగా రఘువంశీ సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలో మరో ఎండ్‌లో రహానే చక్కని సహకారం అందించాడు. రహానేను అన్సారీ ఔట్ చేయడంతో మూడో వికెట్‌కు 81 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. రఘువంశీ కూడా వెంటనే ఔట్ కావడంతో కోల్‌కతా ఇన్నింగ్స్ కుదుపునకు లోనైంది. ఈ తరుణంలో రింకూసింగ్(32 నాటౌట్), అయ్యర్ ఇన్నింగ్స్ స్వరూపాన్ని మార్చారు. వీరిద్దరు రైజర్స్ బౌలర్లను ఉతికి ఆరేస్తూ బౌండరీలతో వీరవిహారం చేశారు. అయ్యర్ దొరికిన బౌలర్‌ను దొరికినట్లు బాదడంతో స్కోరుబోర్డు ఊపందుకుంది. వీరిద్దరి బ్యాటింగ్‌తో ఆఖరి 5 ఓవర్లలో 78 పరుగులు వచ్చాయి.

**రైజర్స్ పేలవంగా:**

లక్ష్యఛేదనలో హైదరాబాద్‌కు ఏమాత్రం కలిసిరాలేదు. భారీ ఆశలు పెట్టుకున్న హెడ్, అభిషేక్ మరోమారు నిరాశపరిచారు. హెడ్‌ను వైభవ్ ఔట్ చేస్తే..అభిషేక్‌ను హర్షిత్ రానా సాగనంపాడు. దీంతో 9 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. తొలి మ్యాచ్‌లో సెంచరీ మినహాయిస్తే పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న ఇషాన్ కిషన్ మరోమారు సింగిల్ డిజిట్ స్కోర్‌కు పరిమితమయ్యాడు. వైభవ్ బౌలింగ్‌లో రహానే సూపర్ క్యాచ్ ద్వారా కిషన్ మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. నితీశ్‌కుమార్(19), మెండిస్, క్లాసెన్ అంతోఇంతో బ్యాట్లు ఝులిపించినా లాభం లేకపోయింది.

**సంక్షిప్త స్కోర్లు**

కోల్‌కతా:20 ఓవర్లలో 200/6(అయ్యర్ 60, రఘువంశీ 50, మెండిస్ 1/5, అన్సారీ 1/25),

హైదరాబాద్: 16.4 ఓవర్లలో 120 ఆలౌట్(క్లాసెన్ 33, మెండిస్ 27, వరుణ్ 3/22, వైభవ్ 3/29)





## యూపీ స్కామ్‌లో షమీ సోదరి

భారత వెటరన్ పేసర్ మహ్మద్ షమీ పేరు అనుకోకుండా వివాదంలోకి వచ్చింది. తన కుటుంబ సభ్యులు స్కామ్ కు పాల్పడినట్లుగా తేలడంతో, షమీ పేరును యూస్ చేసి వార్తా కథనాలు ప్రచురితమవుతున్నాయి. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ లోని అమ్రోహాలో జరిగింది. తాజాగా దీనిపై అధికారులు, పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇంతకీ ఏం జరిగిదంటే.. యూపీలోని అమ్రోహాలో షమీ సోదరి షబీనా నివాసం ఉంటోంది. అయితే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేయకుండానే షబీనా కుటుంబం డబ్బులు తీసుకుంటోందని వెలుగులోకి వచ్చింది. దీనిపై విచారణ జరిపిన అధికారలకు ఇవి నిజమేనని తెలిసింది. దీంతో షబీనా, ఆమె భర్త ఘజన్వీ, ఆమె బావలు ఆమిర్ సుహైల్, నస్రుద్దీన్, షేక్ లతోపాటు ఈ స్కామ్ కి ప్రధాన సూత్రధారి అయిన షబీనా అత్త, ఆ గ్రామ పెద్ద గులే ఆయేషా, అమె కొడుకులు, కూతుర్లపై కేసు నమోదు చేయమని జిల్లా మెజిస్ట్రేట్ నిధి గుప్తా వాట్స్ అదేశించారు. నిజానికి ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేయనప్పటికీ, షబీనా అండ్ కో అంతా 2021 నుంచే జాబు కార్డుల్లో పేరు నమోదు చేసుకుని, నిధులు తీసుకుంటున్నట్లు తేలింది. ఇదంతా షబీనా అత్త ఆయేషా పర్యవేక్షణలోనే జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఎంతమొత్తం దుర్వినియోగం అయింది మాత్రం తెలియడం లేదు. అయితే ఈ నిధులను తిరిగి వారి నుంచి రాబట్టడానికి ప్రయత్నిస్తామని అధికారులు చెబుతున్నారు. దీనిపై లోతైన విచారణ చేస్తున్నామని, త్వరలోనే ఇది కొలిక్కి వస్తుందిని పేర్కొన్నరు. ఇక ఈ స్కామ్ లో అధికార్ల పాత్రపైన దర్యాప్తు జరుగుతోంది. స్థానిక విలేజ్ డెవలప్మెంట్ అధికారి, అసిస్టెంట్ ప్రొగ్రామ్ ఆఫీసర్, ఆపరేటర్, గ్రామ్ ప్రధాన్, ఆమె అనుచరులపైనా దర్యాప్తు జరుగుతోందని సమాచారం. ఇక తాజా ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఒక ఇండియన్ క్రికెటర్ కుటుంబ సభ్యులు ఇలాంటి స్కామ్ కు ఎలా పాల్పడ్డారాని సోషల్ మీడియాలో నెటిజన్లు తిట్టి పోస్తున్నారు. ఇక, షమీ వ్యక్తిగత జీవితం కూడా ఇబ్బందులో ఉన్న సంగతి తెలిసిందే.

## ప్రత్యర్థిని దెబ్బకొట్టిన సిరాజ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును తమ సొంత గడ్డపై గుజరాత్ టైటాన్స్ చిత్తుగా ఓడించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. గుజరాత్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రత్యర్థిని గట్టిగా దెబ్బకొట్టాడు. మూడు వికెట్లతో సత్తా చాటి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపిక య్యాడు. అయితే సిరాజ్ గత సీజన్ వరకూ ఆర్సీబీతోనే కలిసి ఆడాడు. ఇదే చిన్నస్వామి మైదానంలోనే ప్రాక్టీస్‌తో పాటు వికెట్లు కూడా తీశాడు. ఇప్పుడు వాళ్లకే ప్రత్యర్థిగా బరిలోకి దిగి తన ఫైర్ చూపించాడు. మూడో ఓవర్‌లోనే యంగ్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (4)ను క్లీన్ బౌల్డ్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. ఆ తర్వాత డేంజర్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ లివింగ్ స్టోన్‌ను పెవిలియన్ చేర్చి ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. సిరాజ్ దెబ్బకు ఆర్సీబీ మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఇలా గుజరాత్ విజయంలో సిరాజ్ కీలక పాత్ర పోషించాడు. ఆర్సీబీతో ఉన్న అనుబంధాన్ని సిరాజ్ గుర్తుచేసుకున్నాడు.బౌలింగ్ చేస్తున్నప్పుడు ఇవేవీ ఆలోచించను. నేను రొనాల్డో ఫ్యాన్. అందుకే వికెట్ తీసిన సమయంలో అలా సెలబ్రేట్ చేసుకుంటున్నా. ఇంటర్నేషనల్ క్రికెట్?కు బ్రేక్ వచ్చినప్పుడు నా తప్పులు తెలుసుకున్నా. ఫిట్‌నెస్‌పై వర్కౌట్ చేశా' అని సిరాజ్ పేర్కొన్నాడు.

## శుభ్‌మన్ గిల్ పోస్ట్ వైరల్



చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఆర్సీబీ నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. అయితే మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇది విరాట్ కోహ్లీకి కౌంటర్ ఇస్తున్నట్లుగా ఉందంటూ నెటిజన్లు అభిప్రాయడుతున్నారు. 170 పరుగుల ఛేదనను గుజరాత్ దీటుగానే ఆరంభించింది. కానీ, అంతలోనే 4.4 ఓవర్ వద్ద తొలి వికెట్ కోల్పోయింది. భువనేశ్వర్ కుమార్ బౌలింగ్?లో ఓపెనర్ గిల్ (14 పరుగులు) క్యాచౌట్‌గా పెవిలియన్ చేరాడు. అయితే గిల్ ఔటైనప్పుడు విరాట్ కోహ్లీ గట్టిగా అరుస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో ప్రేక్షకుల అరుపులతో స్టేడియం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మీటర్‌పై శబ్దం 126 డెలిబుల్స్‌గా నమోదైంది. అయితే తాను ఔటైన సందర్భంలో ప్రత్యర్థి జట్టు అతిగా సంబరాలు చేసుకోవడంపైనే గిల్? కౌంటర్ ఇచ్చాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.'ఈ గ్రౌండ్?లో ఆర్సీబీని 170 పరుగుల్లోపే కట్టడి చేయడం బాగుంది. పిచ్ కూడా ఒక్కోసారి ఒక్కోలా స్పందిస్తుంటుంది.

## లక్నో జట్టులోకి కొత్త అస్త్రం

### క్యాంపులోకి జాయిన్ అయిన ఆకాశ్ దీప్



ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో రెండింటిలో ఓడిపోయి విమర్శలను మూటగట్టుకుంది. ప్రస్తుతం లక్నో పాయింట్ల పట్టికలో రెండు పాయింట్లతో -0.150 రన్ రేట్‌తో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ముఖ్యంగా కెప్టెన్ రిషభ్ పంత్.. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా విఫలమవుతున్నాడు. ఈ క్రమంలో ఇప్పుడు లక్నో జట్టుకు ఓ బిగ్ బూస్ట్ అందింది. ఆ జట్టులోకి కీలక ప్లేయర్ ఎంట్రీ ఇచ్చాడు. లక్నో క్యాంపులోకి ఆకాశ్ దీప్ జాయిన్ అయ్యాడు. అతడు జట్టుతో కలిసిన వీడియోను ఫ్రాంఛైజీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆకాశ్ దీప్ హౌస్ లోకి వచ్చేశాడు అని రాసుకొచ్చింది. వీడియోలో ఆకాశ్ దీప్ కారులో నుంచి దిగి తన సహ ఆటగాళ్లతో కరచాలనం చేస్తూ కనిపించాడు. లక్నో నెక్ట్స్ ముంబయి ఇండియన్స్‌తో ఆడబోయే మ్యాచ్ కోసం ఎంట్రీ ఇచ్చాడు.లక్నో... ఆకాశ్ దీప్‌ను ఐపీఎల్ 2025 వేలం పాటలో రూ.8 కోట్లకు కొనుగోలు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ తో పోటీ పడి మరీ అతడిని దక్కించుకుంది. ఆకాశ్ దీప్ 2022 నుంచి ఆర్సీబీ తరపున ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 8 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. అందులో 7 వికెట్లు తీశాడు. ఇప్పుడు ఇతడు లక్నో జట్టులోకి చేరడంతో బౌలింగ్ లైనప్ లో మరింత బలం వచ్చినట్టుంది. కెప్టెన్ పంత్ కు చేతికి కూడా కొత్త అస్త్రం చేరినట్టైంది. చూడాలి మరి ఇతడు ఎలాంటి ప్రదర్శన చేస్తాడో..

## మీరు జర్నలిస్ట్‌లా.. స్క్రిప్ట్ రైటర్లా?

### ఓ మీడియా ప్రతినిధిపై సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం



ఓ మీడియా ప్రతినిధిపై టీమిండియా టీ20 కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'మీరు జర్నలిస్ట్‌లా.. స్క్రిప్ట్ రైటర్లా'అని మండిపడ్డాడు. తనపై తప్పుడు కథనాలను ప్రచురించారని సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశాడు.టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. వచ్చే సీజన్ నుంచి అతను గోవాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ విషయాన్ని జైస్వాల్ కూడా అంగీకరించాడు. గోవా జట్టు కెప్టెన్సీ ఆఫర్ ఇవ్వడంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తాను ఎంతో రుణపడి ఉంటానని కూడా చెప్పాడు. జాతీయ జట్టు తరఫున మ్యాచ్‌లు లేనప్పుడు గోవా తరఫున దేశవాళీ మ్యాచ్‌లు ఆడుతానని తెలిపాడు. అయితే యశస్వి జైస్వాల్‌తో పాటు ముంబై జట్టులోని ఇతర ఆటగాళ్లతో కూడా గోవా క్రికెట్ అసోసియేషన్ టచ్‌లో ఉందని ఓ మీడియా కథనాన్ని ప్రచురించింది. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై జట్టును వీడేందుకు సిద్ధమయ్యాడని పేర్కొంది. ఈ కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సూర్యకుమార్ యాదవ్.. అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్‌ను షేర్ చేస్తూ సదరు జర్నలిస్ట్‌పై మండిపడ్డాడు. కామెడీ సినిమాలు చూడటం మానేసి ఇలాంటి వార్తలు చదవడం మొదలుపెడుతానని సెటైర్లు పేల్చాడు.'నువ్వు స్క్రిప్ట్ రైటరా? జర్నలిస్ట్‌వా..? ఇక నుంచి నవ్వుకోవాలంటే కామెడీ సినిమాలు చూడటం మానేసి ఈ ఆర్టికల్స్ చదవడం మొదలుపెట్టాలి. ఇదో చెత్త కథనం' అని సూర్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశాడు. సూర్య విమర్శలతో సదరు మీడియా సంస్థ ఈ ఆర్టికల్‌ను అప్‌డేట్ చేసింది.



### విరాట్ వేలి గాయం

## పెద్దదేమీ కాదు

గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్ సందర్భంగా గాయపడిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి సంబంధించిన అప్డేట్ వచ్చింది. ప్రస్తుత తన పరిస్థితిని గురించి ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్ వివరించాడు. విరాట్ కి అయిన వేలి గాయం పెద్దదేమీ కాదని, ప్రస్తుతం తాను ఫైన్ గానే ఉన్నాడని వ్యాఖ్యానించాడు. ఇక చిన్నస్వామి స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లక 169 పరుగులు చేసింది. అనంతరం గుజరాత్ ఛేదనను 17.5 ఓవర్లలో 2 వికెట్లకు 170 పరుగులు చేసి, పూర్తి చేసింది. తాజా విజయంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్-4కి ఎగబాకింది. నిజానికి ఆర్సీబీ తరపునే సిరాజ్ కు గుర్తింపు వచ్చింది. ఐపీఎల్లో ఆడిన తరవాత కోహ్లీ ప్రోత్సాహంతో జాతీయ జట్టు వరకు చేరుకున్నాడు. ఇక గతేదాడి వేలంలో సిరాజ్ ను ఆర్సీబీ రిటైన్ చేసుకోలేదు. దీంతో గుజరాత్ టైటాన్స్ తనను వేలంలో దక్కించుకుంది. ఇక బెంగళూరులో ఆడిన అనుభవం ఉన్న సిరాజ్.. పరిస్థితులను బాగా ఉపయోగించుకుని మూడు వికెట్లు సాధించాడు. దీంతో గుజరాత్ ఈ మ్యాచ్ లో పై చేయి సాధించింది. సిరాజ్ ను రిటైన్ చేసుకోనందుకు బాధేమీ లేదని, ప్రస్తుతమున్న బౌలింగ్ లైనప్ తో హేపీగానే ఉన్నామని ఫ్లవర్ తెలిపాడు.

## ఒంటిచేత్తో అదిరిపోయే క్యాచ్

### బాబర్ అజామ్ ఫీల్డింగ్ ప్రతిభకు అభిమానులు ఫిదా

హామిల్టన్‌లోని సెడాన్ పార్క్ వేదికగా పాకిస్తాన్, న్యూజిలాండ్ మధ్య జరిగిన రెండో వన్డేలో పాకిస్తాన్ తడబడ్డప్పటికీ, బాబర్ అజామ్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ క్యాచ్‌ను చూసిన అభిమానులు, మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు ఆశ్చర్యానికి గురయ్యారు. "ఇది క్యాచ్ ఆఫ్ ది సెంచరీ!" అని పలువురు ప్రశంసించారు. న్యూజిలాండ్ టాప్ ఆర్డర్ దూకుడుగా ఆడుతున్న సమయంలో, 9వ ఓవర్‌లో మూడో బంతికి ఈ అద్భుతమైన దృశ్యం కనిపించింది. మహ్మద్ వసీం జూనియర్ బౌలింగ్‌లో కివీస్ ఓపెనర్ రైస్ మారియు ఫ్లిక్ చేయడానికి ప్రయత్నించగా, బంతి లీడింగ్ ఎడ్జ్ తీసుకొని ఆఫ్-సైడ్ వైపుకు ఎగిరిపోయింది. కవర్స్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న బాబర్ తన కుడివైపు గాల్లోకి ఎగిరి, ఒంటిచేత్తో అద్భుతంగా క్యాచ్ పట్టాడు. ఈ క్యాచ్‌ను చూసిన ప్రేక్షకులు ఒక్కసారిగా ఆనందంతో కేరింతలు కొట్టారు.



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం..రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY








### రాహుకేతు పూజలో

# పూజాహెగ్డే



శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం. అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది. తాజాగా ఇవాళ పూజా హెగ్డే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్ని స్వామి, అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు శేష వస్త్రం తో సత్కరించి, వేద ఆశీర్వచనాలు... తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.



# హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్

*అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయ కుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వం లో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. -క్రై-మ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 -ట్రైలర్ విశేషంగా ఆకట్టు-కుంది. కార్తీ ఇప్పుడు హిట్ 3 లో ఓ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. త్వరాలోనే అందుకు సంబంధించి త్వరలోనే అధికారకే ప్రకటన రానుంది. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాను వరల్డ్ వైడ్ గా మే 9 న రిలీజ్ కానుంది*



### స్పిరిట్‌లో

# రామ్‌గోపాల్ వర్మ ?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే భారీ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా ? అని ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. అయితే రీసెంట్ గా ఉగాది పండుగా వేడుకలలో పాల్గొన్న సందీప్ మాట్లాడుతూ.. ప్రభాస్ స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు- ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్పెషల్ క్యారెక్టర్ చేయబోతున్నారనే వార్తలపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. వర్మ ఇంతకు ముందు ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో స్పెషల్ క్యామియో చేసిన సంగతి తెలిసిందే. చీఫ్ చింటు అనే స్ట్రీట్ ఫుడ్ వ్యాపారిగా ఆయన ఈ మూవీలో కనిపించాడు. ఆయన కనిపించిన సీన్స్ కొద్ది సేపే అయిన థియటర్లో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సందీప్ రెడ్డి తీస్తున్న 'స్పిరిట్' సినిమాలోనూ ఆర్జీవీ నటిస్తారని టాక్ నడిచింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వర్మ.. ప్రభాస్ తో మరోసారి కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పై క్లారిటీ- ఇచ్చాడు.. ' 'స్పిరిట్' సినిమాలో నేను ఓ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాననే వార్త చాలా రోజులుగా వింటు-న్నాను. కానీ ఇందులో ఏమాత్రం నిజం లేదు. ఎందుకంటే అసలు నేను సందీప్ వంగాని ఎప్పుడూ అడగలేదు. దాని గురించి నాకు ఏమీ తెలియదు. నాకు అశ్వినీ దత్, ప్రభాస్ తెలుసు. సరదాగా 'కల్కి' లో చేయమని అడిగారు.. చేశాను అంతే. దాని కోసం పెద్దగా ఆలోచించి చేసిందేమీ లేదు. కానీ 'కల్కి' సినిమాలో నా పాత్రకి జనాల నుంచి వచ్చిన రియాక్షన్ చూసి సర్ప్రైజ్ అయ్యాను' అని క్లారిటీ- ఇచ్చారు వర్మ.

# ఆహాలో హోంటౌన్ వెబ్ సీరిస్

**పాతరోజులు గుర్తుకు వచ్చాయన్న రాజీవ్ కనకాల**

*రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందింది. ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు. మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు- సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారని రాజీవ్ తెలిపారు. అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటు-న్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా అని అన్నారు.*




### సిద్ధార్థ్.. భాస్కర్

# మధ్య గ్యాప్

**- అదంతా సినిమాలో మామూలే అని వివరణ**



సిద్ధార్థ్ జొన్నలగడ్డ హీరోగా నటిస్తూ, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్' అనే సినిమా రూపొందింది. ఈ నెల 10న విడుదల కానున్న ఈ చిత్రం చిత్రీకరణ సమయంలో వీరిద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని, సిద్ధార్థ్, దర్శకత్వంలోనూ ఆసక్తి చూపిస్తూ సృజనాత్మక పనుల్లో ఎక్కువగా పాల్గొంటున్నాడని, ఇది భాస్కర్‌కు అసంతృప్తి కలిగించిందని, ఒక పాటను భాస్కర్ లేకుండా చిత్రీక రించారని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వ్యాపించాయి. ట్రైలలర్ విడుదల కార్యక్రమంలో సిద్ధార్థ్ మరియు భాస్కర్ ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నించారు. సినిమా అనేది టీం వర్క్ తో కూడిన పక్రియ, అందరూ చిత్రం కోసం శ్రమిస్తారు, తమ డిస్కషన్ గదిలోకి వెళ్తే అది ఒక యుద్ధ రంగంలా అనిపిస్తుందని, సినిమా కోసం తాము వాదించుకుంటాం, తిట్టుకుం టాం కొట్టుకునేదాకా వెళ్తాము, కానీ ఆ గది నుంచి బయటకు వచ్చిన తర్వాత అన్నీ మర్చిపోతామని భాస్కర్ అన్నారు. సిద్ధార్థ్‌కు అన్ని విషయాలపై లోతైన అవగాహన ఉందని, అది సినిమాకు ఒక బలంగా మారుతుందని, ఒక సన్నివేశాన్ని అతనికి అప్పగించి నిశ్చింతగా ఉ ండవచ్చని, కెమెరా వద్ద 'రోలింగ్..కట్' అని చెప్పడమే సరిపోతుందని భాస్కర్ అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ్ కూడా గండిపేట వద్ద ఒక పాటను దర్శకుడు లేకుండా తీశామని, అయితే ఆ సమయంలో భాస్కర్ ఎడిటింగ్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని అన్నారు, 'మీరు ఏసీ గదిలో పని చేయండి, మేము ఎండలో కష్టపడతాం' అని ఇద్దరూ సరదాగా మాట్లాడుకున్నామని, భాస్కర్‌కు తెలియకుండా లేదా ఆయన అనుమతి లేకుండా సాంగ్ షూట్ ఎలా సాధ్యమవుతుందని సిద్ధూ జొన్నలగడ్డ మీడియాను ప్రశ్నించారు.